**:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (24.10.2020)**

**01.** పల్లవి :

చక్రస్నానంబిదె - చక్రధారి - చక్రస్నానంబిదె ॥ ॥ చక్రస్నానంబిదె ॥

**02.** అనుపల్లవి :

నక్రహరణుని విక్రముని - ఏడు కొండలపైన ।
దర్శన మొసగు సుదర్శన ధారుని ॥ ॥ చక్రస్నానంబిదె ॥

**02.** చరణం :

క్షీరాబ్ధి శయనునికి - క్షీరాభిషేకం । జలజాక్ష సోమునికి - జలకాభిషేకం ।
హర్యక్ష దక్షునికి - హరిద్రాభిషేకం । శ్రీవత్స వక్షునికి - శ్రీఫలాభిషేకం ॥
॥ చక్రస్నానంబిదె ॥

**03.** చరణం :

పక్షీంద్ర గమనునికి - పుష్పాభిషేకం । మోక్ష ప్రదాయునికి - శ్రీతులసీ సమర్పనం ।
పద్మాక్ష విభునికి - శ్రీగంధ లేపనం । బ్రహ్మోత్సవ ఫలమీయగ - బ్రహ్మాణ్యుని వైభవం ॥
॥ చక్రస్నానంబిదె ॥

- - -